# ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమాఖ్య

**Federation of Government Residential Teachers and Employees Organisations (FGRTEO)**

**బి7-ఎఫ్2-ఎల్.ఐ.జి., భాగ్యనగర్ కాలని, ఎం.జి.రోడ్, నాంపల్లి, హైదరాబాద్**

| ఛైర్మన్ | కో-ఛైర్మన్ | కో-ఛైర్ పర్సన్ | సెక్రటరీ జనరల్ |
|---|---|---|---|
| **డి.ఎన్.మూర్తి** | **డి.లక్ష్మణరావు** | **యమ్. ప్రేమావతి** | **దామచర్ల మధుసూదనరావు** |


## సర్క్యులర్

**తేది : 16-02-16**

★ పి.ఆర్.సి.-ప్యారిటీ స్కేళ్ళ సాధనకై దశలవారీ ఆందోళనా కార్యక్రమాలను విజయవంతం చేయండి.

★ ఫిబ్రవరి 25న **విజయవాడలో మహాప్రదర్శన**

★ మార్చి 3న **"ఛలో హైదరాబాద్"**

★ అప్పటికీ ప్రభుత్వం స్పందించనిచో **" వర్క్‌టు రూల్"** సమ్మె.

ప్రియమైన మిత్రులారా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మరియు ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు గతసంవత్సరం కల్పించిన పి.ఆర్.సి.-2015, హెల్త్‌కార్డులు వంటి పలు సౌకర్యాలను ఎన్ని ప్రయత్నాలు చేసినా, నేటికీ ఇవ్వకపోవడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోంది. పైగా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ఇతర సమస్యల పరిష్కారంలో కూడా గురుకుల సంస్థల యాజమాన్యాలు విఫలమయ్యాయి. ఫలితంగా నాలుగు గురుకుల సంస్థలలోని సిబ్బంది సంఘాలతో పునర్నిర్మించిన 'ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమాఖ్య' సమావేశమై "దశలవారీ ప్రత్యక్ష కార్యాచరణ" ప్రతిపాదనతో ఈ నెల 5వ తేదీన' ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. ఈ ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా పి.ఆర్.సి, మరియు పలు ఇతర సమస్యల పరిష్కారానికై సభ్యులంతా చైతన్యంతో 'గురుకుల ఫెడరేషన్' ఇచ్చిన పిలుపు మేరకు వివిధ కార్యక్రమాల్లో సమైక్యంగా, ఏకోన్ముఖంగా పాల్గొనాలని విజ్ఞప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలోని పేద, బడుగు, బలహీన, ఇతర వెనుకబడిన సామాజిక వర్గాల సంక్షేమ చర్యలలో భాగంగా, వివిధ యాజమాన్యాల ఆధ్వర్యంలో నూరు శాతం ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ గురుకుల విద్యాలయాలను నిర్వహిస్తున్నది. విద్యార్థులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, సంస్థ స్థాయిలో మరియు ప్రభుత్వ స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై గురుకుల సంస్థల పరిధిలో 2003 నాటికి పనిచేస్తున్న 14 వృత్తి సంఘాలు ఒక్కటై "ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల సమాఖ్య" అనే సమైక్య వేదిక ఏర్పాటుచేసినారు. ఈ వేదిక తక్షణమే నాటి దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ, చేసిన ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం "గురుకుల డైరెక్టరేట్" ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి అన్ని గురుకులాలలో ఒకేరకమైన దినచర్య, సర్వీసురూల్స్, ప్రమోషన్ల విధానాన్ని ప్రతిపాదించింది. ఫెడరేషన్ ప్రధాన డిమాండ్ అయిన కాంట్రాక్ట్ వ్యవస్థరద్దు మరియు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించి, మిగిలిన ఖాళీల్లో శాశ్వత ప్రాతిపదికన నియమకాలు చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. తద్వారా 1996-2004 మధ్య నియామకమైన షుమారు 1245 మంది సాంఘిక సంక్షేమ గురుకులంలో, 401 మంది గిరిజన సంక్షేమ గురుకుంలో క్రమబద్ధీకరించబడ్డారు. అయితే ఆంధ్రప్రదేశ్ గురుకుల సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను మాత్రం నేటికి క్రమబద్ధీకరించ కుండా, ప్రభుత్వం తన వివక్షాపూరిత వైఖరిని మరోసారి చాటింది.

ఇటీవల కాలంలో రాష్ట్ర విభజన అనంతరం, గురుకులాల సిబ్బంది ఎదుర్కొంటున్న అనేక ఉమ్మడి సమస్యల పరిష్కారానికై నాటి గురుకుల ఫెడరేషన్ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బి.సి.సంక్షేమ, సాధారణ గురుకులాలల్లోని వివిధ వృత్తి సంఘాలతో పునర్వ్యవస్థీకరించబడింది. ఎన్నికైన కార్యవర్గం తక్షణమే తేది: 3-2-16న విజయవాడలో సమావేశమై సమస్యలను చర్చించి, వాటి పరిష్కారం కోరుతూ ది.5-2-16న ప్రభుత్వానికి, గురుకుల సంస్థల యాజమాన్యాలకు దశల వారీ పోరాటానికి నోటీసులిచ్చింధి.

**ఫెడరేషన్ దశలవారీ కార్యాచరణ :**

**(1) తేది 10-2-16 SMS Campaign**

**(2) తేది : 25-2-16న విజయవాడలో మహాప్రదర్శన - ధర్నా**

**(3) తేది 10-3-16 న "ఛలో అసెంబ్లీ-హైదరాబాద్".**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర విభజనానంతరం ఉద్యోగులకు రిటైర్‌మెంట్ వయోపరిమితి 60సం॥లకు పెంపు, పి.ఆర్.సి-2015, హెల్త్‌కార్డులు వంటి అనేక సౌకర్యాలు కల్పించినప్పటికి, గురుకుల సిబ్బందికి ఇవి సక్రమంగా నేటికీ, అమలు కాకపోవుట గురుకుల సిబ్బందిని, తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నవి. అనేక ప్రయత్నాల తర్వాత రిటైర్‌మెంట్ వయస్సు 60 సం॥ల పెంపు ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి.

**పి.ఆర్.సి-2015**

రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 30, 2015న పి.ఆర్.సి-2015ను ప్రభుత్వోద్యోగులకు ఇస్తూ ఉత్తర్వులిచ్చింది. కానీ నేటికీ ఈ ఉత్తర్వులు గురుకులాల సిబ్బందికి వర్తింపజేయకపోవడం అత్యంత అభిశంసనీయం. పైగా గురుకుల సంస్థల యాజమాన్యాలు కరస్పాండింగ్ స్కేళ్ళను ప్రతిపాదించుట, వారి బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తుంది. గురుకుల సిబ్బంది యొక్క ప్రత్యేక, అదనపు విధుల కారణంగానే ఇతర ఉపాధ్యాయుల కంటె ఉన్నత స్కేళ్ళు మొదటి నుండి ఇవ్వబడ్డాయి. గతరెండు పి.ఆర్.సి.లలో ఇతర ఉపాధ్యాయులకు 1,2 ఉన్నత గ్రేడులతో స్కేళ్ళు ఇవ్వగా, మనకు కరస్పాండింగ్ స్కేళ్ళు మాత్రమే ఇవ్వడం శోచనీయం, ప్రభుత్వం ఆధ్వర్యంలోని వికలాంగుల సంక్షేమ శాఖలో నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇస్తున్న స్కేళ్ళను, అదే పేరుతో కాదర్లు కలిగిన మనకు గత పి.ఆర్.సి.లో కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం కూడ గురుకుల సంస్థలు అట్టి ప్రత్యేక స్కేళ్ళను ప్రతిపాదించకపోవడం అత్యంత బాధాకరం.

**హెల్త్ కార్డులు :**

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ గిరిజన సంక్షేమ గురుకుల సంస్థల సిబ్బందికి ప్రస్తుతం 'మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్' సౌకర్యం ఉండగా, సాంఘిక సంక్షేమ గురుకులంలో మెడికల్ అలవెన్సులు మాత్రమే చెల్లించబడుతున్నాయి. పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్న గురుకులాల సిబ్బందికి, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వోద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులు ఇవ్వాలి.

**010-హెడ్‌ద్వారా జీతాలు :-** గురుకులాల్లో ఇటీవల కాలంలో ప్రతినెలా సక్రమంగా, జీతాలు, ఇతర బిల్లులు చెల్లించక పోవడం సాధారణమైపోయింది. ప్రతినెలా జీతం 1వతేదీకి వస్తుందో, రాదో అని సిబ్బంది ఆందోళనతో ఎదురు చూడవలసి ఉంటున్నది. దీనికి పరిష్కారంగా గురుకులాలల్లో జీతాలు, ఇతర బిల్లుల చెల్లింపులు 010-హెడ్ ద్వారా చెల్లించడమేనని ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నది.

**విభజన:-** జూన్ 2, 2014న రాష్ట్ర విభజన జరిగినప్పటికి, రాష్ట్ర కేడర్ ఉద్యోగుల విభజన పూర్తికాక పోవడంతోను, సొసైటీల విభజనపై గురుకుల యాజమాన్యాలకు, ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లేకపోవడం వల్ల గురుకుల సంస్థల విభజన నేటికీ చట్టబద్దంగా పూర్తికాలేదు. ఫలితంగా 60సం॥ల రిటైర్మెంట్ వర్తింపు, విభజన పూర్తి కాలేదనే సాకుతో పలుమార్లు తిరస్కరించబడి చివరికి ఆమోదం పొందింది. ప్రస్తుతం పి.ఆర్.సి. ఫైలుకు కూడా ఆర్థికశాఖ ఈ సాకుతో అడ్డుకోంటున్నది. గురుకులాల విభజన ప్రక్రియ వెంటనే చట్టబద్దంగా పూర్తికావడం అత్యంతావశ్యకం.

**గురుకుల డైరెక్టరేట్ :** అన్ని ప్రభుత్వ గురుకులాలను ఒకే యాజమాన్యం క్రిందకి తెస్తూ "గురుకుల డైరెక్టరేట్"ను పాఠశాల విద్యా డైరెక్టరేట్, మరియు ఉన్నత విద్యా డైరెక్టరేట్‌ల మాదిరిగా ఏర్పాటు చేయుట ఆవశ్యకం. దీనివల్ల గురుకుల సంస్థలు విడిగా ఉంటూనే, విద్యాసంబంధిత, పరిపాలనా, సర్వీసునిబంధనలు, ఉద్యోగ నియామకాలు, విద్యార్థుల ప్రవేశ పరీక్షలు ఉమ్మడిగా ఉంటాయి. గురుకుల సిబ్బంది ప్రభుత్వోద్యోగులుగా పరిగణింపబడి ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు గానే అందుతాయి.

**అదనపు పోస్టులు :** 2008 తర్వాత గురుకుల పాఠశాలల్లో మరియు కళాశాలల్లో క్రమంగా విద్యార్థుల సంఖ్య పెరిగింది. కాని పెరిగిన సెక్షన్లకు అనుగుణంగా అవసరమైన పోస్టులు నేటివరకు మంజూరు కాక, ప్రస్తుత ఉపాధ్యాయ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిపై అదనపు పనిభారం పడుతున్నది. దీనివల్ల ఫలితాలు తగ్గితే మాత్రం యాజమాన్యాలు, ఉపాధ్యాయులను పనిష్మెంట్లతో వేధిస్తున్నాయి. కావున ఈసమస్యను పరిష్కరించడానికి పెరిగిన పనిభారానికి అనుగుణంగా శాస్త్రీయంగా లెక్కించి, అవసరమైన పోస్టులను అదనంగా వెంటనే మంజూరు చేయాలి. విద్యార్థులకు కంప్యూటర్ విద్యాబోధనకై ప్రత్యేకంగా కంప్యూటర్ ఉపాధ్యాయుని పోస్టును మంజూరు చెయ్యాలి.

**కాంట్రాక్ట్, మరియు ఇతర సిబ్బంది :-** ఇదే విధంగా సిబ్బందిని కాంట్రాక్టు/ గెస్టు/ పార్ట్‌టైమ్/ కంటెంజెంట్/ ఔట్‌సోర్సింగ్ వంటి రకరకాల పేర్లు, జీతాలతో విభజించి శ్రమదోపిడి చేస్తున్నాయి. ఈ విధంగా పనిచేస్తున్న సిబ్బంది. అందరికీ జీతాలను పెంచవలసి ఉంది. ఆంధ్రప్రదేశ్ గురుకుల సంస్థల్లో 2001 నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు నేటికీ

క్రమబద్ధీకరించబడలేదు. 2001-07 మధ్య సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకులాలలో క్రమబద్ధీకరించబడిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలి. గురుకులాలల్లో ఇప్పటికీ వున్న కాంట్రాక్టు సిబ్బంది సర్వీసు క్రమబద్ధీకరణ కూడా సాధించవలసి ఉంది.

**బదిలీలు-ప్రమోషన్లు, ఇతర సమస్యలు:-** సిబ్బంది బదిలీలు, ప్రమోషన్లలో ఒక్కోగురుకులం ఒక్కోవిధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ పరిస్థితి నివారించడానికి "బదిలీల కోడ్", ప్రమోషన్ కోడ్"ను 4- గురుకులాలల్లో ఉమ్మడిగా ఆమోదింపజేయనిచో సాధారణ ఉపాధ్యాయ ఉద్యోగి తీవ్రంగా నష్టపోతున్నాడు. సర్వీసు నిబంధభల్లో ఉన్న వివిధ లోపాల వల్ల 12/18/24 సం॥ల స్కేళ్ళు మరియు ప్రమోషన్లలో ఉపాధ్యాయ, ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. గురుకులాల్లో నూతనంగా "వైస్-ప్రిన్సిపాల్" పోస్టు, మెస్ ఇంఛార్జిగా "వార్డెన్", వసతి గృహం వద్ద విద్యార్థులకు ముఖ్యంగా విద్యార్థినులకు రాత్రిపూట రక్షణగా "సంరక్షకుడు/ సంరక్షకురాలు" పోస్టులను ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం అదనపు బాధ్యతలకు ఇస్తున్న అన్ని అలవెన్సులను పెంచవలసి ఉంది. విద్యార్థులకు ఇస్తున్న పర్‌కాపిటా, దోబీ, బార్బర్, కాస్మటిక్ ఛార్జిలను పెంచటంతో పాటుగా అన్ని గురుకులాల్లో విద్యార్థులకు ఒకేరకమైన సౌకర్యాలు అనగా యూనిఫాం, షూస్, ట్రంకుపెట్టె, బెడ్‌షీట్లు, స్టేషనరీ, కాస్మటిక్స్ అందించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా సిబ్బందికి క్వార్టర్‌లు, ప్రయోగశాల, గ్రంథాలయం, ప్రహరీగోడ, కంప్యూటర్ విద్య, విద్యార్థి బల్లలు, మంచాలు, మైదానం, క్రీడా సామగ్రి ప్రతి విద్యాలయంలో కల్పించాలి. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ, మరియు గురుకుల సంస్థల యాజమాన్యాల నిర్లక్ష్య, ఉదాసీన, వివక్షాపూరిత విధానాలకు వ్యతిరేకంగా సమస్యల పరిష్కారం కోరుతూ ప్రత్యక్ష కార్యాచరణకై "ఫెడరేషన్" ఇచ్చిన దశల వారీ ఆందోళనా కార్యక్రమాలను విజయవంతం చేయాలని యావత్ గురుకుల ఉపాధ్యాయ, అధ్యాపక, అధ్యాపకేతర మరియు ప్రధానాచార్యులు, ఇతర అధికారులందరిని ఫెడరేషన్ కోరుతోంది.

- ★ **గతపోరాటాల ఫలితంగానే మనం ప్రస్తుతం అనుభవిస్తున్న సౌకర్యాలు వచ్చాయి**
- ★ **పోరాడితే పోయేదేమి లేదు, సమస్యల సత్వర పరిష్కారం తప్ప**
- ★ **పోరాట స్థాయిని బట్టే, ఫలితాల సాధన ఉంటుంది.**
- ★ **సమైక్య, సమరశీల పోరాటాలతోనే సమస్యల పరిష్కారం.**

## గురుకుల ఫెడరేషన్ (FGRTEO) రాష్ట్ర కార్యవర్గం:

**D.N.MURTHY**
Chairman, 9949574443

**M.PREMAVATHI**
Co-Chairperson, 8106328739

**D.MADHUSUDHANA RAO**
Secretary General, 9491338772

**D.LAKSHMANA RAO**
Co-Chairman, 9440731404

*Vice- Chairmen :*

**U.SUDHAKAR**
94440387658

**K. MOHANA RAJU**
9666728299

**A.L.GURRAPPA**
9959757036

**Dr.K.LAXMINARAYANA**
9441548751

**M.ABRAHAM SATYASEELA**
99893219117

*Secretaries :*

**Dr. P.V.MALLESWAR**
9848379118

**P.V. RAMANA**
9440594528

**G.CHANDRASEKHAR**
9490130611

**P. CHINNAIAH**
9966710354

**K.CHANDRASEKHAR**
9010598604

*E.C. Members :*

**K.V. RAMANA**
9440157517

**M. ANIL KUMAR**
9848588620

**K.B.B. RAO**
9908388057

**D.P.RAMI REDDY**
9493456779

**A. SRIRAMULU**
9441373370

**A. ANAND KUMAR**
PRO & Media Incharge, 9440383382

## ఫెడరేషన్ ప్రధాన డిమాండ్లు

1. అన్ని గురుకులాల సిబ్బందికి, వికలాంగుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సిబ్బందితో సమాన వేతన స్కేళ్ళు ఇస్తూ ఒకే ప్రభుత్వ ఉత్తర్వులివ్వాలి.
2. వెంటనే ప్రభుత్వోద్యోగులతో సమానంగా "హెల్త్ కార్డు"లు ఇవ్వాలి.
3. 010- హెడ్ ద్వారా జీతాలు ఇతర బిల్లులు గురుకులాల్లో చెల్లించాలి.
4. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మధ్య గురుకులాల విభజన చట్టబద్దంగా పూర్తిచేయాలి.
5. గురుకుల డైరెక్టరేట్ ఏర్పాటు చెయ్యాలి.
6. పెరిగిన విద్యార్థుల/సెక్షన్ల సంఖ్యకు అనుగుణంగా, అవసరమైన పోస్టులు మంజూరు చేయాలి.
7. క్రమబద్ధీకరణ:
   - ★ 25-11-93 నాటికి 5సం॥ల పూర్తి సర్వీసు లేనందున మిగిలి పోయిన సాధారణ మరియు సాంఘిక సంక్షేమ గురుకులంలో ఉన్న 15మంది అడ్‌హాక్ మరియు 43 మంది 4వ తరగతి సిబ్బందిని క్రమబద్ధీకరించాలి.
   - ★ ఆం.ప్ర. గురుకుల సంస్థల్లో 2001 నుండి, మిగిలిన గురుకులాలలో 1996-2004 మధ్య నియామకమైన కాంట్రాక్టు టీచర్ల సర్వీసులు తక్షణమే క్రమబద్ధీకరించాలి.
   - ★ 2004 తదుపరి సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాలల్లో నియామకమైన కాంట్రాక్టు ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59, వెలుగులో క్రమబద్ధీకరించాలి.
8. 2015- వేతన సవరణకు అనుగుణంగా గురుకులాలల్లోని కాంట్రాక్టు, పార్ట్‌టైమ్, గెస్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలి.
9. అదనపు బాధ్యతలకు ఇస్తున్న అన్ని రకాల అలవెన్సులు పెంచాలి.
10. విద్యార్థుల పర్‌కాపిటా, దోబీ, బార్బర్, కాస్మటిక్ ఛార్జీలు పెంచాలి. ఈ సౌకర్యాలు అన్ని గురుకులల్లో విద్యార్థులకు యూనిఫాం, షూస్, ట్రంకుపెట్టె, బెడ్‌షీట్లు, స్టేషనరీ, కాస్మటిక్స్ అందించాలి. విద్యార్థులకు సెలవులముందు/తర్వాత వచ్చే/వెళ్లేటప్పుడు బస్‌పాసులను ఇవ్వాలి.
11. సిబ్బందికి క్వార్టర్లు, ప్రహరీగోడ, ప్రయోగశాల, ఆటస్థలం, గ్రంథాలయం, క్రీడా సామాగ్రి, విద్యార్థి బల్లలు, మంచాలు, కంప్యూటర్ లాబ్‌లు, ఏర్పాటు చెయ్యాలి.
12. నూతన పోస్టులు వైస్-ప్రిన్సిపాల్, మెస్ ఇంఛార్జి (వార్డెన్), సంరక్షకుడు పోస్టులు ప్రత్యేకంగా మంజూరు చెయ్యాలి.
13. 2007-09 మధ్య సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులల్లో క్రమబద్ధీకరించబడిన కాంట్రాక్టు ఉద్యోగులకు, వారు కాంట్రాక్టు ఉద్యోగంలో చేరిన తేదీ నుండి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
14. సర్వీసు నిబంధనల్లోని లోపాలను వెంటనే సవరించాలి.
15. గురుకులాల్లో 'సౌరవిద్యుత్'ను ఉపయోగించుకొనేట్లు చర్యలు తీసికోవాలి.
16. గురుకులాలల్లో ఖాళీగాఉన్న 4వ తరగతి ఉద్యోగుల పోస్టుల నియామకాలను జిల్లాకలెక్టర్ ద్వారా వెంటనే చేపట్టాలి.
17. నూతన గురుకులాల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేప్పుడు, అవసరమైన అన్నిరకాల రెగ్యులర్ పోస్టులు, మౌలిక సౌకర్యాలు, ఇతర అవసరాలతో కూడిన సమగ్రమైన బడ్జెట్ ప్రతిపాదనలు చేర్చాలి.
18. ప్రతి గురుకుల నిర్వహణలో అవసరమైన విద్యార్థులకు అందించే వస్తువులకు, కిరాణా సరుకులు, పాలు, గ్రుడ్లు, కూరగాయలు, బార్బర్, దోబీ టెండర్లు అన్నీ వేసవిలోనే పూర్తిచేసి, జూన్ 1వ తేదీకి విద్యార్థులకు అందించే వస్తువులు సిద్దంగా ఉండేట్లు చర్యతీసికోవాలి.

మిత్రులారా! పై డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ చేపట్టిన తదుపరి కార్యక్రమాలైన 1. ఫిబ్రవరి 25న విజయవాడలో మహాధర్నా-ర్యాలీ మరియు 2) మార్చి 10న ఛలో అసెంబ్లీ-హైదరాబాద్ లలో సభ్యులంతా చైతన్యంతో, సమరోత్సాహంతో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ....

మీ

ఉద్యమాభినందనలతో...

**దామచర్ల మధుసూదనరావు**

సెక్రటరీ జనరల్, FGRTEO

## PRINTED MATTER BOOK -POST

From:
**SECRETARY GENERAL**
**Federation of Govt. Residential**
**Teachers & Employees Organisations**
B7-F2-LIG, Bhagyanagar Colony,
Opp. Care Hospital, M.J.Road,
Nampally, Hyderabad - 500 001.

To
**The Principal, Teaching & Non-Teaching Staff.**
**A.P.S.W./TW-Residential School /Jr. College** (Boys/ girls)

____________________

____________________

____________________

PIN ☐☐☐☐☐☐